

వేములవాడ: ఓల్డ్ అర్బన్ పాఠశాలలో వినియోగించుకొని సిరా చూపుతున్న ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్ బాబు



బోయినపల్లి: కొదురుపాక ప్రభుత్వ పాఠశాలలో ఓటేసి సిరాచుక్క చూపిస్తున్న ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్ దంపతులు



గొల్లపల్లి పోలింగ్ కేంద్రం వద్ద బీఆర్ఎస్ కార్యకర్తలతో ధర్మపురి అభ్యర్థి కొప్పుల ఈశ్వర్

# ఓటేసి.. చైతన్య పరిచి

అసెంబ్లీ ఎన్నికల్లో పలువురు ప్రముఖులు ఓటేశారు. సిరిసిల్ల అభ్యర్థి, మంత్రి కేటీఆర్ హైదరాబాద్‌లో, వేములవాడ బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు తన కుటుంబ సభ్యులు, రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ చల్మెడ రాజేశ్వర్‌రావు, మాజీ న్యాయ శాఖ మంత్రి చల్మెడ ఆనందరావుతో కలిసి కోనరావుపేట మండలం మల్కపేటలో, వేములవాడ పట్టణంలోని ఓల్డ్ అర్బన్ కాలనీలో ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్‌బాబు, బోయినపల్లి మండలం కొదురుపాకలో రాజ్యసభ సభ్యుడు జోగినపల్లి సంతోష్‌కుమార్, కుటుంబ సభ్యులు, తంగళ్లపల్లి మండలం కస్బెకట్కూర్‌లో సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, జిల్లా కేంద్రంలోని గీతానగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎస్పీ అఖిల్‌మహాజన్, సిరిసిల్ల పట్టణం శాంతినగర్‌లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనురాగ్ జయంతి, కుటుంబ సభ్యులు, అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్, ఆర్డీవో ఆనంద్‌కుమార్, జిల్లా కేంద్రంలోని గీతానగర్ ప్రభుత్వ పాఠశాలలో మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, చక్రపాణి, గంభీరావుపేట మండలం గజసింగవరంలో నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, తంగళ్లపల్లి మండలంలో బీఆర్ఎస్ రాష్ట్ర నేత చీటి నర్సింగరావు, వేములవాడలో మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి ఓటు హక్కును వినియోగించుకున్నారు.

–రాజన్న సిరిసిల్ల, నవంబర్ 30 (నమస్తే తెలంగాణ)



కోనరావుపేట: మల్కపేటలో ఓటు హక్కును వినియోగించుకున్న ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు, కుటుంబ సభ్యులు, రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ చల్మెడ రాజేశ్వర్‌రావు, మాజీ న్యాయ శాఖ మంత్రి చల్మెడ ఆనందరావు



కోనరావుపేట: రామన్నపేటలో ఓటేసి సిరా చుక్క చూపిస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ అరుణ, కుటుంబ సభ్యులు



ఇల్లంతకుంట: మండల కేంద్రంలో కేంద్రాన్ని పరిశీలించి సిరాచుక్కను చూపిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్











ఓటేసి సిరా చుక్క చూపిస్తున్న నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి, ఎస్పీ అఖిల్ మహాజన్, సెస్ చైర్మన్ చిక్కాల, బీఆర్ఎస్ నేత చీటి నర్సింగరావు, కలెక్టర్ అనుగరాగ్ జయంతి దంపతులు



ముస్తాబాద్: ఓటు హక్కు వినియోగించుకున్న విద్యుత్ నియంత్రణ మండలి చైర్మన్ తన్నీరు శ్రీరంగారావు కుటుంబ సభ్యులు



సిరిసిల్ల: గీతానగర్ ప్రభుత్వ పాఠశాలలో ఓటు హక్కు వినియోగించుకున్న బీఆర్ఎస్ నాయకులు



తొలి సారి ఓటు హక్కు వినియోగించుకున్న సాయికుమార్‌రావు



కేటీఆర్‌పై అభిమానంతో దుబాయి నుంచి వచ్చి ఓటేసిన తన్నీరు సాయి నందన్‌రావు





ఓటుహక్కును వినియోగించుకున్న అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్, ఆర్డీవో ఆనంద్‌కుమార్



ఎల్లారెడ్డిపేట: ఓటు హక్కు వినియోగించుకున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఆగయ్య, నాయకులు

## పోలింగ్ సరళిని పర్యవేక్షించిన రామన్న



సిరిసిల్లలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పోలింగ్ కేంద్రంలో మహిళా ఓటరును కేంద్రంలోని వెళ్లేందుకు సాయం చేస్తున్న మంత్రి కేటీఆర్

సిరిసిల్ల/సిరిసిల్ల రూరల్, నవంబర్30: సిరిసిల్ల బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రికేటీఆర్ గురువారం పోలింగ్ సరళిని క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించారు. మొదట తంగళ్లపల్లి మండలం జిల్లెల్లలోని పోలింగ్ కేంద్రంతోపాటు సిరిసిల్ల పట్టణంలోని గీతానగర్ బాలికల ఉన్నత పాఠశాల, కుసుమ రామయ్య పాఠశాలలో ఏర్పాటు పోలింగ్ కేంద్రాలను స్థానిక నేతలతో కలిసి పరిశీలించారు. అక్కడే ఉన్న ఓటర్లతో మాట్లాడారు. కేటీఆర్ పోలింగ్ కేంద్రానికి రావడంతో ఓటర్లలో ఉత్సాహం కనిపించింది. తర్వాత తంగళ్లపల్లికి చేరుకుని స్థానిక నేతలతో మాట్లాడారు. పోలింగ్ సరళిని అడిగి తెలుసుకున్నారు. అందరూ ఓటేశారా అంటూ పలుకరించారు. తంగళ్లపల్లిలోని గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో ఉన్న పోలింగ్ బూత్ వద్ద ఉన్న బీఆర్ఎస్ యూత్ లీడర్లతో మాట్లాడి, వారితో పోలింగ్ సరళిని అడిగి తెలుసుకున్నారు. వారితో కలిసి ఫొటోలు, సెల్ఫీలు దిగి ఉత్సాహపర్చారు. తర్వాత సిరిసిల్లకు పయనమయ్యారు. ఆయా కార్యక్రమాల్లో నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, ఎంపీపీ పడిగెల మానస, మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు మాట్ల మధు, సర్పంచ్ అంకారపు అనిత, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు చెన్నమనేని వెంకట్రావు, ఎంపీటీసీ కోడి అంతయ్య, నాయకులు అంకారపు రవీందర్, పెద్దూరి తిరుపతి, ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, బండి జగన్, జగత్, అనిల్‌గౌడ్ బొల్లి రామ్మోహన్, అన్నల్ దాస్ వేణు, సుంకపాక మనోజ్ తదితరులు ఉన్నారు.



సిరిసిల్లలోని కుసుమరామయ్య పాఠశాలలో పోలింగ్ సరళిని అడిగి తెలుసుకుంటున్న మంత్రి కేటీఆర్

## పలు పోలింగ్ కేంద్రాల్లో చల్మెడ సందర్శన

చందుర్తి/ రుద్రంగి, నవంబర్ 30: అసెంబ్లీ సాధారణ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో వేములవాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. చందుర్తి మండల కేంద్రంతోపాటు, నర్సింగాపూర్, మల్యాల, లింగంపేట గ్రామాలతోపాటు రుద్రంగిలోని బూత్‌లను కలియదిరిగారు. పోలింగ్ సరళిని పరిశీలించి పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ప్రతి ఒక్కరూ ఓటు వేసేలా పార్టీ నేతలు శ్రమించాలని సూచించారు. ఇక్కడ కేడీసీసీబీ డైరెక్టర్ జలగం కిషన్‌రావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు ఉన్నారు.



చందుర్తి : పోలింగ్ కేంద్రంలో ఆరా తీస్తున్న అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు